- రాష్ట్రంలో 8 మంది ఐపీఎస్‌లకు స్థాన చలనం
- 25, 26 తేదీల్లో బయో ఏషియా సదస్సు
- ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణం
- చేదెక్కనున్న కాఫీ.. 20% వరకు పెరగనున్న ధర
- చట్టానికి లోబడే ఓటీటీ కంటెంట్ ఉండాలి: సుప్రీం

.....లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 21.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 257 ‖ వెల (Price) రూ.6.50

అష్టమి

శుక్రవారం, సూర్యోదయం: 6-39, సూర్యాస్తమయం: 6-20. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి పగలు 11-58 వరకు. నక్షత్రం: అనురాధ పగలు 3-53 వరకు. వర్జ్యం: రాత్రి 9-54 నుంచి రాత్రి 11-37 వరకు. రాహుకాలం: ఉదయం 11-02 నుంచి పగలు 12-29 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-00 నుంచి ఉదయం 9-46 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-53 నుంచి పగలు 1-39 వరకు. అమృతకాలం: లేదు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



బాబు జలచౌర్యం.. రేవంత్ చోద్యం

నీటి దోపిడీకి వంతపాడుతున్న కేంద్రం చేష్టలుడిగి చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కృష్ణా నీళ్లను యథేచ్ఛగా కొల్లగొడుతున్న ఏపీ: హరీశ్

సర్కారు నిర్లక్ష్యంతో తెలంగాణకు తీవ్ర ప్రమాదం పొంచి ఉన్నది. కాంగ్రెస్‌ను గెలిపించింది పంటలు ఎండగొట్టడానికా? తాగు, సాగు నీటి కోసం ప్రజలు గోస పడడానికా? తెలంగాణ రైతాంగం ప్రయోజనాలు పట్టని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డే మీకు పదవులెందుకు?
-హరీశ్‌రావు

- తెలంగాణను ఎండబెట్టి నీళ్లు తీసుకుపోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ కండ్లు మూసుకున్నరా?
- సీఎం పక్కరాష్ట్రానికి పరోక్షంగా సహకరిస్తున్నరా?
- దీనిపై మంత్రి ఉత్తమ్ ఎందుకు మాట్లాడుతలేరు?
- కేంద్రాన్ని, కృష్ణా బోర్డును నిలదీస్తలేరు ఎందుకు?
- త్రిసభ్య కమిటీ సమావేశం పెట్టాలని అడగరేం?
- బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నరు?
- ప్రజలు గోసపడుతున్నా కిషన్‌రెడ్డి పట్టించుకోరా?
- రాష్ట్ర ప్రయోజనాలు పట్టని మీకు పదవులెందుకు?
- నీళ్లను సాధించండి.. లేదంటే పోరాటానికి రండి
- నిప్పులు చెరిగిన మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఆత్మలేని రేవంత్‌రెడ్డి కట్టప్పలా మారి మరో కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. తన సీటు కాపాడుకోవడం కోసం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఒక న్యూస్‌చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. ఏపీ ఇష్టారాజ్యంగా నీళ్లను దోచుకెళ్తుంటే రేవంత్ సర్కారు ధృతరాష్ట్ర పాత్ర పోషిస్తున్నదని విమర్శించారు. చంద్రబాబు నీటి దోపిడీని అడ్డుకునే ధైర్యం రేవంత్‌రెడ్డికి లేదా? అని ప్రశ్నించారు. ఏపీ అడ్డగొలుగా నీళ్లు ›2వ పేజీలో



నీటిహక్కులను కాపాడేందుకు కృషి

- ఏపీ జల దోపిడీని అడ్డుకోవాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

›2

చంద్రబాబు చిలుక పలుకులు

- ఏపీకి నీళ్లు మళ్లించుకొని సుద్దులు
- నీటిపై రాజకీయం వద్దని నీతులు

తుంగభద్రపై మరో 2 చెక్‌డ్యామ్‌లు

ఒక్కొక్కటి 0.34 టీఎంసీల సామర్థ్యంతో నిర్మాణం

కుంబలనూర్, మంత్రాలయం వద్ద నిర్మించే యోచన

కర్ణాటక ప్రణాళిక.. పట్టించుకోని తెలంగాణ సర్కార్

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): కర్ణాటక రాష్ట్రం తుంగభద్ర నదిని చెరబట్టేందుకు శరవేగంగా అడుగులు వేస్తున్నది. ఇప్పటికే నావలి రిజర్వాయర్‌ను విస్తరించే ప్రణాళికలను శరవేగంగా ముందుకు తీసుకుపోతుండగా, ఇప్పుడు మరో రెండు రోడ్‌కమ్ చెక్‌డ్యామ్‌లను నిర్మించేందుకు సిద్ధమైంది. రూ.397.50 కోట్ల బడ్జెట్‌తో చేపట్టనున్న చెక్‌డ్యామ్‌లకు సంబంధించి టెండర్ల ప్రక్రియను కూడా పూర్తిచేసింది. అయినప్పటికీ తెలంగాణ సర్కారు ఇప్పటివరకు పట్టించుకోవడం లేదు. కుంబలనూర్-చికలపర్వి, మంత్రాలయం-చిన్నమంచాల వద్ద ఈ బరాజ్‌లను నిర్మించనున్నది. వీటి నీటి నిల్వ సామర్థ్యం 0.34 టీఎంసీలుగా నిర్ణయించింది. అంతేకాదు ఆయా బరాజ్‌ల వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లను కూడా ఏర్పాటు చేయాలని ప్రణాళికలను రూపొందించింది. బరాజ్‌ల నిర్మాణానికి అనుమతి కోరుతూ ఇటీవల ఏపీని సైతం సంప్రదించింది. ఇంత జరుగుతున్నా తెలంగాణ సర్కారు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తే శ్రీశైలం జలాశయానికి నీటి ప్రవాహాలు తగ్గిపోతాయి. వెరసి తెలంగాణకు తీరని నష్టం వాటిల్లుతుంది. రాష్ట్ర సర్కారు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తుండటంపై నీటిరంగ నిపుణుల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా స్పందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

పడవాటి నీళ్లను లెక్కించాలి

శాస్త్రీయ పద్ధతుల్లో నీటి అవసరాలను అంచనా వేయాలి ›2

రాష్ట్రాల డిమాండ్లు తీర్చాలి.. కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణ వాదన

హత్యను బీఆర్ఎస్‌కు అంటగడదాం!

రాజలింగమూర్తి హత్యకు రాజకీయ రంగు

కాంగ్రెస్ నేతల కుయుక్తులు

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లపై బురద చల్లేందుకు యత్నం

ఎఫ్ఐఆర్‌కు విరుద్ధంగా ›10

ముగ్గురు మంత్రుల లీకులు

బీఆర్ఎస్‌కు ఆపాదించేలా రాయలని మీడియాపై ఒత్తిడి

కులగణన రీసర్వేకు స్పందన కరువు!

4 రోజుల్లో వివరాలిచ్చింది నాలుగు వేల కుటుంబాలే

అంగన్‌వాడీ టీచర్ల వల్లనే సర్వే సరిగా జరగలేదు ›6

తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ వ్యాఖ్య

హరీశ్‌రావు పేరు చెప్పకుంటే.. నీకు నరకం చూపిస్తం!



ఆయనకు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వు! లేదంటే థర్డ్ డిగ్రీకి తోడు కుటుంబం పరువు తీస్తం

- డీసీపీ విజయ్‌కుమార్, ఏసీపీ మోహన్ బెదిరింపులు
- ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు వంశీకృష్ణ అఫిడవిట్
- పోలీస్‌స్టేషన్‌లో చిత్రహింసలు పెట్టారని కోర్టుకు వెల్లడి
- పోలీసులపై చట్టపరమైన చర్యలు: డిఫెన్స్ న్యాయవాది
- ఈ కేసులో అరెస్టయిన ముగ్గురికి బెయిల్ మంజూరు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టీ హరీశ్‌రావుపై పంజాగుట్ట పోలీసులు పెట్టిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో డీసీపీ, ఏసీపీలపై మరో నిందితుడు టీ వంశీకృష్ణ సంచలన ఆరోపణలు చేశారు. డీసీపీ విజయ్‌కుమార్, ఏసీపీ మోహన్‌కుమార్ తనను చిత్రహింసలు పెట్టారని, హరీశ్‌రావుతోపాటు ఈ కేసులో మరో నిందితునిగా ఉన్న మచ్చ వేణుగోపాల్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాలని బెదిరించారని పేర్కొంటూ 14వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో అఫిడవిట్ దాఖలుచేశారు. 'హైకోర్టు ఆదేశానుసారం ఈ నెల 15న విచారణ కోసం పంజాగుట్ట పోలీసుల ఎదుట హాజరయ్యాను. డీసీపీ విజయ్‌కుమార్, ఏసీపీ మోహన్‌కుమార్ చిత్రహింసలు పెట్టినరు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మచ్చ వేణుగోపాల్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వకపోతే నీ లైఫ్ ›3వ పేజీలో

హైకోర్టు ఆదేశానుసారం ఈ నెల 15న విచారణ కోసం పంజాగుట్ట పోలీసుల ఎదుట హాజరయ్యాను. డీసీపీ విజయ్‌కుమార్, ఏసీపీ మోహన్‌కుమార్ చిత్రహింసలు పెట్టిండ్రు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మచ్చ వేణుగోపాల్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వకపోతే ఈ రోజు రాత్రిలోపు నీకు లైఫ్ లేకుండా చేస్తాం.. అని బెదిరించారు.
- అఫిడవిట్‌లో వంశీకృష్ణ

సీఎం ఇంటి ముందు

గుమ్మడి నర్సయ్యకు తీవ్ర అవమానం

ఐదుసార్లు ఎమ్మెల్యే.. అయినా దొరకని అపాయింట్‌మెంట్

- గంటల తరబడి ప్రజా ఉద్యమకారుడి పడిగాపులు
- మూడ్రోజులుగా తిరిగినా అపాయింట్‌మెంట్‌కు నో
- కాన్వాయ్‌కి ఎదురెళ్లినా ముఖం చాటేసిన రేవంత్
- సీఎం తీరుపై మండిపడుతున్న ప్రజా సంఘాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ)/ఇల్లందు:గుమ్మడి నర్సయ్య.. పరిచయం అక్కరలేని ప్రజా ఉద్యమకారుడు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కమ్యూనిస్టు నాయకుడు. అలాంటి నేత.. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా మూడుసార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసేందుకు ప్రయత్నించారు. కానీ, ఒక్కసారి కూడా సీఎం కనికరించలేదు. మొన్న రోజంతా జూబ్లీహిల్స్ ›6వ పేజీలో

గంభీరావుపేటలో పాలను తీసుకునేందుకు సిబ్బంది నిరాకరించడంతో రోడ్డుపై పారబోసి నిరసన తెలుపుతున్న రైతులు

పాడి రైతు పోరు.. తలొగ్గిన సర్కారు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 'అధికార' జులుం.. నోటీస్ ఇవ్వకుండానే పాలకేంద్రం సీజ్

కాంగ్రెస్ నేతల ఒత్తిడి మేరకు చర్యలు!.. 20 వేల పాడి రైతు కుటుంబాలకు నష్టం

రైతుల కన్నెర్ర, పలుచోట్ల రాస్తారోకో.. జిల్లావ్యాప్తంగా పాలకేంద్రాల వద్ద నిరసనలు

ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరిక.. చివరికి దిగొచ్చి పాలకేంద్రం తెరిచిన అధికారులు ›12

హైడ్రాను మూసేస్తం!

తీరు మారకుంటే జీవో 99ని రద్దు చేస్తం: హైకోర్టు

- భూమి హక్కులను నిర్ణయించడానికి మీరెవరు?
- రాత్రికి రాత్రే హైదరాబాద్‌ను మార్చేస్తారా?
- సెలవు రోజుల్లో కూల్చొద్దు అని చెప్పినా వినరా?
- మీ చర్యలు భయాందోళన కలిగిస్తున్నాయి..
- హైడ్రాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): 'పత్రాలను పరిశీలించి భూయాజమాన్య హక్కులను నిర్ణయించడానికి మీరెవరు? హక్కులను తేల్చే అధికారం మీకెక్కడిది? హైడ్రాకు ఉన్న అధికారాలు ఏమిటో మీకు తెలుసా? రాత్రికి రాత్రి ఏదో చేసేద్దామని కలలు కంటున్నారా? రాత్రికి రాత్రే హైదరాబాద్ నగరాన్ని మార్చేస్తారా? సెలవు రోజుల్లో కూల్చివేతలు ఏమిటి? మీకు ›6వ పేజీలో

హైడ్రా కూల్చివేతలు కొనసాగుతూనే ఉన్నాయి. గురువారం జగద్గిరిగుట్ట పరిధి చెరువు పరిధిలోని పలు నిర్మాణాలను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు